విశాలాంధ్ర

శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా

సోమవారం 18, డిసెంబరు 2023 4 పేజీలు

ప్రాంతీయ విద్యా కేంద్రంలో తాత్కాలిక వసతులు

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : ప్రాంతీయ విద్యా కేంద్రం (రీజనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఎడ్యుకేషన్) తాత్కాలికంగా నెల్లూరు వి అర్ సి కళాశాలలో నిర్వహణకు భవనాన్ని అన్నివసతులతో సిద్ధం చేయాలని కేంద్ర పాఠశాల విద్యాశాఖ కార్యదర్శి శ్రీ సంజయ్ కుమార్ సంబంధిత అధికారులకు సూచించారు. ఆదివారం జాతీయ విద్యా సదస్సును ప్రారంభించిన అనంతరం వి ఆర్ సి కళాశాలను సందర్శించారు. జిల్లా యంత్రాంగం రీజినల్ విద్యా కేంద్రం కొరకు విఆర్సి లో గుర్తించిన గదులను కేంద్ర ప్రభుత్వ కార్యదర్శి కి చూపించి, వసతి విరాలను జిల్లా కలక్టర్ ఎం హరి నారాయణన్ ఆయనకు వివరించారు. అనంతరం స్థానిక దర్గా మిట్టలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించారు. పాఠశాలలో ఐ ఎఫ్. పి డిజిటల్ ప్లాట్ ఫామ్ ద్వారా తరగతి గదిలో జరుగుతున్న విద్యా బోధనను విద్యార్థిని విద్యార్థులతో కలసి కూర్చుని విద్యాబోధన జరుగుతున్న తీరును పరిశీలించారు. ప్రభుత్వం ఇచ్చిన టాబ్లు, పాఠ్యపుస్తకాలు, ప్లాంట్ ద్వారా పిల్లలకు అందిస్తున్న తాగునీరు, మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రభుత్వ కార్యదర్శి పరిశీలించారు. ఈ పర్యటనలో

2లో

అంగన్వాడీలను పట్టించుకునే వారెవరు..

ప్రభుత్వాన్ని నిలదీసిన టీడీపీ అధ్యక్షులు షేక్. అబ్దుల్ అజీజ్

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : నెల్లూరు నగరంలోని నారాయణ మెడికల్ కాలేజీ నందు నెల్లూరు పార్లమెంట్ టీడీపీ అధ్యక్షులు అబ్దుల్ అజీజ్ఆదివారం మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సం దర్భంగా అబ్దుల్ అజీజ్ మాట్లా డుతూఅంగన్వాడీలు రోడ్ల మీదకు వచ్చి పోరాటాలు చేస్తుంటే పట్టిం చుకునే నాథులు కరువయ్యారని, శాంతి యుతంగా నిరసన చేస్తున్న వారి పై లాఠీ ఛార్జీలు చేయడం హౌజ్ అరెస్ట్లు చేయడం కేసులు పెట్టడం దుర్మార్గమని అన్నారు. రాష్ట్రంలో ప్రజలకు తమ బాధలు వ్యక్తపరిచే స్వేచ్ఛ కూడా లేకపోవడం శోచనీయ మన్నారు. అందరికీ అన్న, మామ, మహిళల పక్షపాతి అని చెప్పుకునే జగన్ మోహన్ రెడ్డి అంగన్వాడీలతో చర్చించివారికిమార్గంచూపలేక పోవడం దారుణమన్నారు.టీడీపీ హయాంలో 4200 ఉన్న అంగన్వాడీ వర్కర్ ల జీతాన్ని 10500 చేసిన ఘనత చంద్రబాబు ది అన్నారు. అప్పటికి ఇప్పటికీ బడ్జెట్ పెరిగినా జగన్ మోహన్ రెడ్డి కేవలం వెయ్యి రూపాయలు మాత్రమే పెంచారని అన్నారు. పంచభూతాలను దోచుకునే వైసీపీ నాయకులుఎలాగైనా బతుకు తారని, కార్మికులు కేవలం జీతాలతోనే బతకాలని వారిని ఆదుకోవాలనిహితవపలికారు.ఇతర రాష్ట్రాలతో పోలిస్తే ఆంధ్ర రాష్ట్రంలో పెట్రోల్ డీజల్ ధరలు అధికంగా ఉన్నాయని ఆంధ్ర లో ఉన్నందుకు ప్రజలు ఏమైనా పెనాల్టీ కట్టాల అని ప్రశ్నించారు.అంగన్వాడీ కార్యకర్త హనుమాయమ్మ ను వైసీపీ నాయకులు దారుణంగా హత్య చేశారని పోయె కాలం దగ్గర పడితే ఇలాంటి పాపలే చేస్తారని అన్నారు. వైసీపీ నాయకులకు పోయె కాలం దగ్గర పడిందని, చివరి రోజుల్లో ప్రజలకు సేవ చేసి, పుణ్యకార్యాలు చేసి పుణ్యం మూట కట్టుకోవాలన్నారు.అంగన్వాడీలడిమాండ్లను తీర్చాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.అంగన్వాడీలకు టీడీపీఅండగాఉంటుందనిహామీ ఇచ్చారు.

దశాబ్దాల మత్స్యకార్మికుల కల సాకారం :మంత్రి కాకాణి

విశాలాంధ్ర-ముత్తుకూరు:నేలటూరులో ఫిషింగ్ జెట్టి నిర్మాణంతో ఈ ప్రాంత మత్స్యకారుల దశాబ్దాల కల నెరవేరిందని రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి తెలిపారు. ఆదివారం నేలటూరు పాలెం లో సముద్ర తీరాన రూ.25 కోటతో మత్స్యకారుల జీవనోపాధికి అవసరమైన ఫిషింగ్ జట్టీ నిర్మాణ పనులకు ఆయన అదాని కృష్ణపట్నం పోర్టు అధికారులతో కలిసి భూమి పూజ చేశారు. మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి భూమి పూజ అనంతరం సభ వేదిక వరకు ఆయనకు నేల తాళాలతో మత్స్యకారులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజలకు ఇచ్చిన ప్రతి వాగ్దానాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి నెరవేర్చుతున్నాడని తెలిపారు. మత్స్యకారుల జీవనోపాధికి అవసరమైనటువంటి అదేక సంక్షేమ పథకాలను కూడా ఆయన ప్రవేశపెట్టారన్నారు. ఈ ఫిషింగ్ జుట్టు నిర్మాణానికి గతంలో ఏపీ జెన్కో మూడవ యూనిట్ ప్రారంభోత్సవానికి ముఖ్యమంత్రి వచ్చినప్పుడు ఈ జెట్టి నిర్మాణానికి కూడా శంకుస్థాపన చేయడం జరిగింది అన్నారు. నాటి నుండి నేటి వరకు జట్టి నిర్మాణానికి అవసరమైనటువంటి సాంకేతిపరమైనటువంటి పనులను చేస్తూనే ఉన్నామన్నారు. జిట్టి నిర్మాణానికి ముందు ఇక్కడే వచ్చేందుకు రోడ్డు వంటి మౌలిక సదుపాయాలను కూడా ఏర్పాటు చేయాల్సి ఉంటుందని కృష్ణపట్నం పోర్ట్ యాజమాన్యం చెప్పడం జరిగిందన్నారు. ఈ ఫిషింగ్ జెట్టి నిర్మాణం పూర్తయితే ముత్తుకూరు, తోటపల్లి గూడూరు మండలాల పరిధిలోని సుమారు 400 బో ట్లుమత్స్యకారుల ఇక్కడ ల్యాండ్ అవుతాయని, సుమారు 2000 మంది మత్స్యకారులకు ఉపాధి దొరుకుతుందన్నారు. మత్స్యకారుల దశాబ్దాల కల నెరవేర్చినందుకు తనకు ఎంతో సంతోషంగా ఉందని మార్చి ఆఖరిలోగా నిర్మాణం పూర్తి చేసుకొని ప్రారంభోత్సవం కూడా చేస్తామని ఆయన తెలిపారు. నాన్ ఫిషర్ మెన్ ప్యాకేజీ మంజూరు చేయించి మత్స్యకారులకు కూడా ఇవ్వడం జరిగిందన్నారు. అలాగే సముద్రంలో వేటకు వెళ్లి ప్రమాదవశాత్తు మరణిస్తే 5 లక్షల రూపాయలు ఉన్న ప్రమాద బీమా 10 లక్షల పెంచామన్నారు. అలాగే డీజిల్ సబ్సిడీని కూడా పెంచామన్నారు. ముత్తుకూరులో మత్స్యకారుల కోసం 50 లక్షల మార్కెట్ కమిటీ నిధులతో చేపల మార్కెట్ నిర్మాణం చేపట్టామన్నారు. అలాగే జనవరి ఒకటి నుంచి మూడు వేల రూపాయల పింఛన్ అమలు చేస్తున్నామని, ఆసరా

2లో

ఎన్నికల్లో వైసీపీ ప్రభుత్వ పతనం తథ్యం

-సమాజసేవ కోసమే రాజకీయాల్లోకి..నెల్లూరు నగరంతో మరుపురాని బంధం

-మీట్ ది ప్రెస్ లో జనసేన రాష్ట్ర కార్యదర్శి నాగబాబు

విశాలాంధ్ర-నెల్లూరు సిటీ : జరగనున్న ఎన్నికల్లో వైసీపీ ప్రభుత్వ పతనం తథ్యమని జనసేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొణిదెల నాగబాబు విమర్శించారు. స్థానిక కస్తూరిబాయి గ్రౌండ్, రవీంద్రనాథ్ ఠాగూర్ ఫంక్షన్ హాలులో జనసేన పార్టీ జిల్లా సమీక్ష సమావేశం ఆదివారం రెండవ రోజు నిర్వహించారు. సూళ్లూరు పేట, కోవూరు, నెల్లూరు నగరం నియోజకవర్గాల పార్టీ నేతల, కార్యకర్తలతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. అనంతరం మీట్ ది ప్రెస్ కార్యక్రమంలో నాగబాబు మాట్లాడుతూ సమాజ సేవ కోసమే తాను రాజకీయాల్లోకి వచ్చానని అన్నారు. నెల్లూరు జిల్లాలో గ్రావెల్, ఇసుక మాఫియాలు పెట్రేగిపోతున్నాయని ఆరోపించారు. ఈ మాఫియాను సమర్థవంతంగా తెలుగుదేశం నాయకులు, మాజీమంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి దీటుగా ఎదుర్కొంటున్నారన్నారు. తమ కుటుంబానికి తెలంగాణ రాష్ట్రంలో ఓటు హక్కు ఉండేదని తెలిపారు. తాము నవ్యాంధ్రప్రదేశ్ లోకి ఓటు హక్కును మార్చుకుంటున్నానన్నారు. ప్రజలకు చేయాలనే ఉద్దేశంతో తాను రాజకీయాల్లోకి వచ్చానన్నారు. గతంలో పవన్ కళ్యాణ్ సెయింట్ జోసెఫ్, తాను వీఆర్సీలో విద్యనభ్యసించానని గుర్తు చేశారు. తన నాన్న నెల్లూరులో ఉద్యోగం చేశారని, అమ్మ నెల్లూరు ఆడపడుచని తెలిపారు. తమకు నెల్లూరుతో మరుపురాని బంధం ఉందన్నారు. తమను నెల్లూరు జిల్లా ప్రజల ఆదరణ మరువలేనిది అన్నారు. టీడీపీ, జనసేన పార్టీల పొత్తులతో రానున్న ఎన్నికల్లో కలసి పనిచేస్తామన్నారు. అధిష్టానం నెల్లూరు జిల్లాలో ఏదైనా నియోజకవర్గాలలో పోటీ చేసినప్పటికీ కలసి కట్టుగా నాయకులు, కార్యకర్తలు ఐక్యతతో పనిచేయాలని కోరారు. వైసీపీ ప్రభుత్వాన్ని గద్దెదింపేయాలా, కలిసి కట్టుగా ఓడించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. దేవాలయంలాంటి శాసన సభలో బూతులు మాట్లాడటం, స్టేజ్ మీద డ్యాన్స్ లు వేయడం తప్ప వైసీపీ నాయకులకు ప్రజా సమస్యలు పట్టవని విమర్శించారు. జిల్లాకు చెందిన ఓ నేత గతంలో పోలవరం ప్రాజెక్టు ఏడాదిలో పూర్తి చేస్తామన్నారని, తొందరెందుకంటూ వ్యంగ్యంగా మాట్లాడారని అన్నారు. అనంతరం ఆయన కనిపించకుండా పోయారని ఎద్దేవా చేశారు. ఎన్నికలకు సుమారు వంద రోజులు వ్యవధి

2లో

సినిమా తరహాలో సహజ వనరుల దోపిడీ

నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డిశ్రీధర్ రెడ్డి విమర్శ

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు: సినిమా తరహాలో "రుస్తుం" లో సహజ వనరుల దోపిడీ.చిమ్మ చీకట్లో దోమల మధ్య సోమిరెడ్డి సత్యాగ్రహ దీక్ష చేస్తున్న అధికారుల్లో చలనం లేదు.మంత్రి కాకాణి అడ్డా లో ఇంతజరుగుతున్నఎందుకుఅడ్డుకోరుదానిలోమతలబేందిఈ ప్రభుత్వం ఇక రెండునెలలే ఉంటుంది అధికారులారా! మీరు కోర్టు ధిక్కరణ కేసులు ఎదురుకోక తప్పదురేపటి రోజున స్మగ్లర్లు కొల్లగొట్టిన సంపదనంతా వారి నోటి నుంచి కక్కిస్తాం.నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డిశ్రీధర్ రెడ్డిఅన్నారు జిల్లాలో సిలికా ,క్వార్ట్జ్ లాంటి సహజ వనరులను సినిమా తరహాలో, అధికారాన్ని అడ్డుపెట్టుకొని దోచుకుంటున్నారని ఆదివారం ఉదయం ఆయన సర్వేపల్లి నియోజకవర్గంలో పొదలకూరు మండలం తాటిపర్తి పంచాయతీ వరదాపురం గ్రామంలో రుస్తుం మైకా మైనాలో సోమిరెడ్డి చేస్తున్న సత్యాగ్రహ దీక్షకు సంఘం భావం తెలిపారు.ఈ సందర్భంగా కోటంరెడ్డి విలేకరులతో మాట్లాడుతూ అధికార పార్టీ మంత్రుల ,ఎమ్మెల్యేల అరాచకాలు పరాకాష్టకు చేరుకున్నాయన్నారు .కోట్ల రూపాయల సహజ వనరులను కొల్లగొడుతున్నారన్నారు. సాక్షాత్తు వైసీపీ అధినేతయే ఇసుక వ్యాపారం చేస్తుండం సిగ్గుచేటన్నారు. జిల్లాలోని రోడ్లుఅన్నిధ్వంసంఅవుతున్నాయన్నారు. ఈ ప్రభుత్వం రెండు నెలలు మాత్రమే అధికారంలో ఉంటుందని తర్వాత తాము అధికారంలోకి రాగానే సహజ సంపదలు కొల్లగొట్టిన వైసీపీ గూండాలు, వారికి సహకరించిన అధికారులను ఎట్టి పరిస్థితుల్లో వదలబోమన్నారు.ఆర్.ఆర్ యాక్ట్ ద్వారా స్మగ్లర్లు దోచిన సంపదను కక్కిస్తామన్నారు. అధికారులు కోర్టు ధిక్కరణ కేసుల నుంచి తప్పించుకోలేరని హెచ్చరించారు. మంత్రి కాకానిని తాను ఒక్కటే అడుగుతున్నానని అయ్యాకాకాని నీ సొంత మండలంలో నీ అడ్డాలో ఇంత జరుగుతున్న తమరు ఎందుకు అడ్డుకోరో చెప్పాలన్నారు.ఇందులో మతల బెంటో తమకు తెలియాలన్నారు .చిమ్మ చీకట్లో దోమల మధ్య మాజీ మంత్రి సోమిరెడ్డి సత్యాగ్రహ దీక్ష చేయడం అధికారులు స్పందించకపోవడం ఈ ప్రభుత్వ దిగజారుడుతనానికినిదర్శనమన్నారు. రాబోవు రోజుల్లో సిలికా,క్వార్ట్జ్, ఇసుక దోపిడి పై పెద్ద ఎత్తున ఉద్యమాలు చేస్తామన్నారు. ఇతరుల మైన్ లోకి అక్రమంగా ప్రవేశించి , కోర్టు ఆర్డర్స్ ఇచ్చినా లెక్క చేయకుండా కోట్ల రూపాయలు దోపిడీచేస్తున్నారన్నారు. సీఎందగ్గరనుంచి మంత్రులు, ఎమ్మెల్యేలు ఈమైన్ లో భాగాలున్నాయన్నారు. రెండు నెలల తర్వాత టిడిపి- జనసేన ప్రభుత్వం వస్తుందని వీరి అక్రమాలపై చర్యలు తీసుకోవడం ఖాయమని హెచ్చరించారు.

ప్రాంతీయ విద్యా కేంద్రంలో తాత్కాలిక వసతులు

(మొదటి పేజీ తరువాయి)
విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి ప్రవీణ్ ప్రకాష్, ఎస్సీఈఆర్టీ డైరెక్టర్ దినేష్ ప్రసాద్ సక్లాని, విద్యాశాఖ కమిషనర్ సురేష్ కుమార్, కలెక్టర్ ఎం హరి నారాయణన్, జాయింట్ కలెక్టర్ కూర్మానాద్, మున్సిపల్ కమిషనర్ వికాస్ మర్మత్, సమగ్ర శిక్ష ఎస్ పి డి బి.శ్రీనివాసరావు, మైసూర్ ప్రాంతీయ విద్యా కేంద్రం ప్రిన్సిపల్ వై. శ్రీకాంత్ పలువురు విద్యాశాఖ ఉన్నతాధికారులు, డిఇఒ గంగాభవాని, సమగ్ర శిక్ష ఏపీసీ ఉషా రాణి తదితరులు పాల్గొన్నారు.

కల సాకారం :మంత్రి కాకాణి

(మొదటి పేజీ తరువాయి)
నాలుగో విడత నిధులను లబ్దిదారుల ఖాతాల్లో కూడా జమ చేయడం జరుగుతుందన్నారు. అనంతరం ఫిషింగ్ జెట్టీ ఏర్పాటు చేసే ప్రదేశాన్ని పరిశీలించిన అవతలి గట్టుకు వెళ్లి పరిశీలించి వచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కన్వీనర్ మెట్ట విష్ణువర్ధన్ రెడ్డి, ఆదానీకు కృష్ణపట్నం పోర్ట్ సీఈవో జి జె రావు, పి ఆర్ హెడ్ వేణుగోపాల్, ఎంపీపీ గందవరపు సుగుణ, ఎంపీటీసీ సీనమ్మ, సర్పంచ్ కనకయ్య, మండల పరిషత్ ఉపాధ్యక్షులు పోలిరెడ్డి చిన్నపరెడ్డి, జయలక్ష్మి, సర్పంచ్ కనకయ్య, నాయకులు స్వీపారెడ్డి రామ్మోహన్ రెడ్డి, ఈపూరు కోటారెడ్డి, స్వీపారెడ్డి జానకిరామిరెడ్డి, దువ్వూరు చంద్రశేఖర్ రెడ్డి, మునుకూరు రవికుమార్ రెడ్డి, బాలకృష్ణారెడ్డి, రామ సుబ్బారెడ్డి, నెల్లూరు శివప్రసాద్, అన్నా బత్తిన కృష్ణవేణి, మస్తాన్, ఈదురు శ్రీనివాసులు రెడ్డి, పైన రామయ్య, వెంకటేశ్వర్లు, మత్స్యశాఖ అధికారులు, అధికారులు,మండలంలోని వివిధ గ్రామాల మత్స్యకార సంఘాల నాయకులు, నేలటూరు మత్స్యకార కాపులు తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల్లో వైసీపీ ప్రభుత్వ పతనం తథ్యం

(మొదటి పేజీ తరువాయి)
ఉందని, వైసీపీ ప్రభుత్వాన్ని గద్దె దించేందుకు అందరూ కలసికట్టుగా పనిచేయాలని కోరారు. ప్రజా వ్యతిరేక విధానాలను ప్రశ్నించిన వారిపై కేసులు బనాయిస్తోందన్నారు. ఆ కేసులకు భయపడొద్దని, జనసేనకు బలమైన న్యాయవిభాగం ఉందని ధీమా వ్యక్తం చేశారు. ప్రభుత్వ వైఫల్యాలను ఎండ కడుతూ, జనసేన పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జాతీయ మీడియా ప్రతినిధి వేములపాటి అజయ్, జనసేన పార్టీ జిల్లా అధ్యక్షుడు చెన్నారెడ్డి మనోక్రాంత్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి గునుకుల కిషోర్, జనసేన పార్టీ జిల్లా అధికార ప్రతినిధి కారంపూడి కృష్ణారెడ్డి, చిరంజీవి యువత రాష్ట్ర ఉపాధ్యక్షులు ఏటూరి రవి కుమార్ , రాష్ట్ర నాయకులు పావుజెన్ని చంద్రశేఖర్, పవన్ కళ్యాణ్ యువత జిల్లా అధ్యక్షులు గుడి హరి రెడ్డి , జనసేన జిల్లా ఉపాధ్యక్షులు బద్దిపూడి సుధీర్, నగర అధ్యక్షుడు దుగ్గిశెట్టి సుజయ్ బాబు, సూళ్లూరుపేట నియోజకవర్గ ఇంచార్జి ఉయ్యాల ప్రవీణ్ , కోవూరు నియోజకవర్గ పాయింట్ ఆఫ్ కాంటాక్ట్ శ్రీనివాసులు రెడ్డి, జనసేన రాష్ట్ర నాయకులు కొట్టే వెంకటేశ్వర్లు, సుందర రామిరెడ్డి , లీగల్ సెల్ అధ్యక్షుడు చదలవాడ రాజేష్ , ఐటీ వింగ్ అధ్యక్షుడు నక్కా శివకృష్ణ, జనసేన నాయకులు కాకు మురళి, హేమ చంద్ర యాదవ్, శరవణ, షాజహాన్, వీర మహిళలు నాగరత్నం, షేక్ అలియా, సుభాషిణి, కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

పేదలకు ఆహారం పంపిణీ

విశాలాంధ్ర - కావలి : పట్టణంలోని బుడంగుంట గిరిజన కాలనీలో నివసిస్తున్న రెక్కాడితే కానీ డొక్కాడని నిరుపేద కుటుంబాలకు మీకోసం స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు దిలీప్ కుమార్ రాయపాటి ఆధ్వర్యంలో ఆదివారం చికెన్ బిర్యానీ పంపిణీ చేశారు. అమెరికాలోని అకర్మన్ టెక్నాలజీ అధినేత కట్టా నోయల్ రాజ్ పుట్టిన రోజు సందర్భంగా చికెన్ బిర్యాని పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో దిలీప్ కుమార్ రాయపాటి మాట్లాడుతూ ఖండాంతరాలు దాటి సుదూర ప్రాంతంలో ఉన్నప్పటికీ తన పుట్టిన పరిసర ప్రాంతాల్లో పేదలకు సహాయం చేయాలనే ఆశయంతో వృధా ఖర్చులు చేయకుండా తన జన్మదిన వేడుకలను మీకోసం స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించి నిరుపేదల ఆకలి నింపడం చాలా సంతోషమన్నారు. ఈ కార్యక్రమంలో రాజేష్, నోయల్ కుమారుడు ఆరెన్ త్యాగరాజ్ మీకోసం సంస్థ అధ్యక్షులు శ్రీనివాసులు ఆవులమంద, విశ్రాంత ఉద్యోగి అనుపల్లి రమణయ్య, నందిపాటి రమేష్, సోమిశెట్టి బ్రహ్మయ్య, రెహమాన్, నోయల్ బంధుమిత్రులు, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు మెరిట్ స్కాలర్ షిప్‌లు

విశాలాంధ్ర-ఆత్మకూరు : ఆత్మకూరులోని సెయింట్ మేరీస్ ఇంగ్లీషు మీడియం పాఠశాలలో కృష్ణచైతన్య విద్యాసంస్థల డైరెక్టర్ పర్వతరెడ్డి రానా ప్రమోద్ రెడ్డి ఆధ్వర్యంలో 10వ తరగతి విద్యార్థులకు మెరిట్ స్కాలర్ షిప్ పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలు పొందిన విద్యార్థిని విద్యార్థులకు మెమెంటోలు, ప్రశంసాపత్రాలను అందచేశారు. విద్యార్థులకు 10వ తరగతి పరీక్షలకు ఎలా సిద్ధం కావాలో తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూరు నియోజకవర్గ ప్రైవేట్ ఉపాధ్యాయ సంఘ అధ్యక్షుడు పంటే మల్లికార్జున, ముష్తాజబిల్, రింసాలకు మెమెంటో ప్రశంసాపత్రాన్ని అందచేశారు. విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు.

ప్రభుత్వ పించను భిక్ష కాదు

పెన్షనర్ల సంఘ నేతల వక్కాణింపు

విశాలాంధ్ర-ఆత్మకూరు : 30 సంవత్సరాల పాటు ప్రభుత్వ ఉద్యోగిగా విధులు నిర్వహించి ప్రజలకు సేవలందించిన ఉద్యోగులకు పించను ఏదో ఉచితంగా ఇస్తున్నట్లు ప్రభుత్వాలు భావిస్తున్నాయని, ప్రభుత్వం ఇచ్చే పెన్షన్ భిక్ష కాదని పలువురు పెన్షనర్లు పేర్కొన్నారు. ఆదివారం ఆత్మకూరు పట్టణంలోనిఓ ప్రైవేట్ కళ్యాణ మండపంలో పెన్షనర్లడే ను నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు పెన్షనర్లను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విశ్రాంత ఉద్యోగులు ప్రశాంత జీవనం సాగిస్తున్నారంటే డీఎస్ నకారా కృషి ఫలితేమనని సందర్భంగా వారు గుర్తు చేసుకున్నారు. ప్రస్తుతం ప్రభుత్వ విధానాలు పెన్షన్ ఇవ్వడం ఎందుకు, పెన్షన్ ఇచ్చే విషయంలో సమూలమైన మార్పులు చోటు చేసుకుంటున్నాయని, కొంత మంది మేధావులు కూడా విశ్రాంత ఉద్యోగ ఉపాధ్యాయుల పట్ల సరైన అవగాహన లేకుండా అసందర్భంగా మాట్లాడుతున్నారని అన్నారు. లక్షల కోట్లు రాయితీలు కార్పోరేట్ శక్తులకు ఇస్తున్నారని, 30 సంవత్సరాలకు పైగా ప్రజలకు, ప్రభుత్వానికి సేవలు చేసి వృద్దాప్యదశలో బాధ్యతాయుతంగా వ్యవహరించవలసిన ప్రభుత్వాలు పించను విషయాన్ని ఎన్నికల అజెండాగా మార్చడం దురదృష్టకరమని అన్నారు. సుప్రీం కోర్టు కూడా పించను భిక్ష కాదు ఉద్యోగుల హక్కు అని పేర్కొందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూరు రిటైర్డ్ ఉద్యోగుల ఉపాధ్యాయుల సంఘం నాయకులు రామ్మూర్తి, మణి ప్రసాద్, సుధాకర్ రావు, రమణయ్య, వీవీ రమణారెడ్డి, అన్నం నారయ్య, చాంద్ బాషా, సాధిక్ హుస్సేన్, లక్కు కృష్ణప్రసాద్ లు ఉన్నారు.

నారాయణను కలిసిన డాన్స్ మాస్టర్ జానీ

విశాలాంధ్ర-నెల్లూరు టౌన్ : మాజీమంత్రి పొంగూరు నారాయణను ప్రముఖ డాన్స్ మాస్టర్ జానీ కలిశారు. నగరంలోని నారాయణ క్యాంప్ కార్యాలయంలో ఆదివారం జానీ మాస్టర్ పుష్పగుచ్ఛం అందజేసి సత్కరించారు. అనంతరం పలు రాజకీయ విషయాల పై వారు చర్చించినట్లు సమాచారం. డాన్స్ మాస్టర్ గా మరింతగా ప్రతిభ చూపి ఉన్నత స్థితికి చేరుకోవాలని జానీకు సూచించినట్లు సమాచారం. మాస్టర్ జానీ వెంట జనసేన పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి గునుకుల కిషోర్ ఉన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఒకరికి గాయాలు

విశాలాంధ్ర-ఆత్మకూరు : సంగం మండలం రాంపు సమీపంలో రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. చేజర్ల నుండి నెల్లూరు వైపు బైకు పై వెళ్తున్న అంకయ్య అనే ఉపాధ్యాయుడు కి ఎదురుగా అకస్మాత్తుగా కుక్క అడ్డు రావడంతో బైక్ బోల్తాపడింది . ఈ ప్రమాదంలో ఉపాధ్యాయుడు అంకయ్యకి తీవ్ర గాయాలవడంతో స్థానికులు వెంటనే 108కి సమాచారం అందించారు. 108 సంఘటన స్థలానికి చేరుకొని క్షతగాత్రుడిని వెంటనే నెల్లూరులోని ఓ ప్రైవేటు వైద్యశాలకు తరలించారు.

రాజకీయ పదవులపై నాకు ఆసక్తి లేదు: నాగబాబు

విశాలాంధ్ర బ్యూరోనెల్లూరు: రాజకీయ పదవులపై తనకు ఆసక్తి లేదని జనసేన నేత నాగబాబు స్పష్టం చేశారు. ఎంపీగా పోటీ చేస్తాననేది అబద్ధపు ప్రచారమని చెప్పారు. నెల్లూరులో రెండో రోజు జనసేన ఆత్మీయ సమావేశం జరిగింది..ఇందులో నియోజక వర్గాల వారీగా నాగబాబు సమీక్ష చేపట్టారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. వైకాపా నేతల అక్రమ మైనింగ్‌పై ఆగ్రహం వ్యక్తం చేశారు'అక్రమ మైనింగ్‌పై మాజీమంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి చేస్తున్న దీక్షకు సమయం లేక వెళ్లలేదు. నాకు ఏపీ, తెలంగాణలో ఓటు ఉందనేది అసత్యం. హైదరాబాద్‌లో ఓటు ఉంది కానీ, మొన్నటి ఎన్నికల్లో వేయలేదు. మంగళగిరికి వచ్చేయడంతో ఓటు మార్చాలని దరఖాస్తు చేశా. వైనాట్ 175 అని వైకాపా అంటోంది. మేం వైనాట్ వైకాపా జీరో అంటాం. ఏ నాయకుడైనా ప్రతిపక్షం ఉండకూడదనే ఆలోచన చేయకూడదు" అని నాగబాబు అన్నారు..

దొంగ ఓట్లు చేర్చుకునే అవసరం వైసీపీకి లేదు

విశాలాంధ్ర-కందుకూరు రూరల్ దొంగ ఓట్లను చేర్చుకునే సంస్కృతి ముమ్మాటికి తెలుగుదేశం పార్టీ దేనని, వారు చేసే తప్పును వైసీపీ మీదకు నెట్టడం అహేతుకమైన చర్యని ఆ పార్టీ నాయకులు చీమల రాజా ఘాటుగా విమర్శించారు ఆదివారం సాయంత్రం స్థానిక వైకాపా కార్యాలయంలో పాత్రికేయుల సమావేశంలో వారు మాట్లాడుతూ ఎమ్మెల్యే మహీధర్ రెడ్డి ని విమర్శించడం వల్ల ఖ్యాతి పొందవచ్చనే దురుద్దేశంతో ఇంటూరి నాగేశ్వరరావు వ్యవహరించడం ను ప్రజలు ఛీత్కరిస్తున్నా రన్నారు. కార్యక్రమంలో వైకాపా పట్టణ అధ్యక్షుడు షేక్ రఫీ మాట్లాడుతూ కందుకూరు ఆరో వార్డులోని సుందరయ్య నగర్ లో తుఫాన్ నేపథ్యంలో అక్కడ ప్రజలకు దుప్పట్లు భోజనాలు ఏర్పాటు చేశామన్నారు.

పీడిత ఉద్యమాలకు అండగా నిలబడాలి

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు: ప్రముఖ కవి విశ్లేషకుడు విమర్శకుడు సతీష్ చంద్రార్పితరం మెదడులలోకి సనాతన కుల ధర్మం శాశ్వతం అన్న భావనను, మైనార్టీ మత సమూహాల పట్ల కృత్రిమ ద్వేషాన్ని, కుల వ్యవస్థ అజ్ఞానం మూఢ విశ్వాసాలను అబద్ధాల చరిత్రను ఎక్కించి క్రమంగా ప్రజలను మానసిక బానిసత్వంలోకి విజయవంతంగా పాలకులు నడిపించగలుగు తున్నారని దీనికి సామాజిక మాధ్యమాలు పత్రికలు మీడియా ఉపయోగపడడం పట్ల ప్రముఖ కవి విశ్లేషకుడు విమర్శకుడు సతీష్ చంద్ర తీవ్ర ఆవేదన ఆందోళన వ్యక్తం చేశారు. పీడీఎస్‌యు రాష్ట్ర మహాసభలు నెల్లూరులో జరుగుతున్న సందర్భంగా విద్యార్థి యువతరంపై మీడియా ప్రభావం అనే అంశంపై ఆయన మాట్లా డారు. ఇవాళ కేంద్రంలో రాష్ట్రంలో నిరుద్యోగం చాలా తీవ్రమైన సమస్యగా ముందుకు వచ్చిందని దాని ఫలితంగా వందలాది మంది విద్యార్థులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారని దీని వెనుక పాలకుల వైఫల్యాన్ని ఎత్తిచూపాల్సిన మీడియా భజన మీడియా గా మారడం మరింత ఆందోళన కలిగిస్తుందన్నారు. తెలంగాణ ఎన్నికల్లో బర్రె లక్క ఎన్నికల్లో నిలబడిన సందర్భంగా ప్రసార మాధ్యమాలలో వచ్చిన విశేష ఆదరణ నిరుద్యోగానికి నిలువుద్దంగా అర్థం చేసుకోవాలని అన్నారు. మోడీ నూతన విద్యా విధానం 2020 పేరుతో తీసుకొస్తున్న విద్యా విధానంలో తరగతి గదిని హిందూ మత రాజ్యం ఏర్పాటుకు సాధనంగా వాడుకుంటున్నారని అలాగే విద్యని ప్రజల హక్కుగా కాకుండా సామ్రాజ్యవాదం కంపెనీల ప్రయోజనాలకు పెట్టుబడులకు కేంద్రంగా ఉపయోగించే లక్ష్యంతో ప్రవేశపెడుతున్నారని అన్నారు. దేశంలో ప్రతిఘటన వచ్చినప్పుడల్లా మీడియాను పాలకులు తమ కంట్రోల్ లోకి తీసుకుంటున్నారని అన్నారు. నిన్నగాక మొన్న పార్లమెంటులో పొగ బాంబులు విసిరిన సంఘటన పరిశీలిస్తే దాని వెనుక నిరుద్యోగం ఉందని పత్రిక కథనాలు వెల్లడించాయి. దేశవ్యాప్తంగా విశ్వవిద్యాలయాల్లో కుల వివక్షతకు వ్యతిరేకంగా దాడులకు వ్యతిరేకంగా విద్యార్థి లోకం పిడికిలి బిగించాలన్నారు. అలాగే విద్యా ఉద్యోగ అవకాశాలు, నిరుద్యోగంపై అవినీతిపై యువత ఉద్యమించుకున్న ఉండేందుకు ఫేస్బుక్ యూట్యూబ్ వంటి సామాజిక మాధ్యమాల ద్వారా విచ్చలవిడి అసలే సంస్కృతిని కూడా వెదజల్లుతున్నారని ఈ విశ్వసంస్కృతి పాలకుల రాజకీయ ప్రయోజనాల కంటే కంపెనీల ఆర్థిక ప్రయోజనాలు ఉన్నాయని, అందుకోసమే అశ్లీల వెబ్సైట్స్ ని అరికట్టడం లేదని విమర్శించారు అందుకే విద్య కాషాయీకరణ జరగకుండా లౌకిక ప్రజాస్వామ్య విలువలను కాపాడుకుంటూ హక్కుల అరుణకు వ్యతిరేకంగా విద్యార్థులు ఐక్యంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు ఈ అంశానికి పిడిఎస్యు రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎస్ కిరణ్ కుమార్ అధ్యక్షత వహించారు వేదికపై పిడిఎస్యు రాష్ట్ర అధ్యక్షులు యు గనిరాజు ప్రధాన కార్యదర్శి రాజశేఖర్ జాతీయ కన్వీనర్ ఎం రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

అంకమ్మ మల్లెంకొండేశ్వర స్వామి వార్షిక ఉత్సవాలు

విశాలాంధ్ర -మర్రిపాడు: మండల పరిధిలోని చుంచులూరు గ్రామంలో శ్రీ అంకమ్మ మల్లెం కొండేశ్వర స్వామి దేవస్థానం నిర్మించి సంవత్సరం పూర్తయిన సందర్భంగా గ్రామస్తులు ఘనంగా ఉత్సవాలు నిర్వహించారు.ఈ సందర్భంగా వివిధ రకాల పూజా కార్య క్రమాలు,హెూమాలు నిర్వహించారు.అనంతరం మహిళలు పొంగళ్ళు పొంగించి నైవేద్యం సమర్పించారు.ఈ కార్యక్రమంలో వివిధ ప్రాంతాల నుంచి భక్తులు పాల్గొని అంకమ్మ మరియు మల్లెంకొండేశ్వర స్వామివార్లను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు కోరెం మల్లికార్జున,సాంబయ్య,కొండలరావు,ఇంద్ర మధు,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

లోకేష్ యువగళ పాద యాత్ర ముగింపు బహిరంగ సభకు ఘన ఏర్పాట్లు..కొండ్లపూడి

విశాలాంధ్ర-రాపూరు:యువనేత నారా లోకేష్ బాబు చేపట్టిన యువగళం పాదయాత్ర ముగిం పు దశకు చేరుకున్న నేపథ్యం లో నెలిమర్ల నియోజక వర్గం, భోగాపురం మండలం, పొలిపల్లి గ్రామం లోని భూమాత లే అవుట్ నందు ఈ నెల 20 వ తేదీ బుధవారం ననిర్వహించ నున్న భారీ బహిరంగ సభ ప్రాం గణం, వసతి ఏర్పాట్లను మాజీ మంత్రులు, ఎంఎల్ఏలు, ఎంఎ ల్ సిలు,మాజీ ఎంఎల్ఏలు,ఎం ఎల్ సి లతో పలరశీలిస్తున్న రా పూరు మండల స్థానికులు తిరు పతి పార్లమెంట్ ఉపాధ్యక్షులు కొండ్లపూడి రాఘవ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అక్షింతలు వితరణ కార్యక్రమం

విశాలాంధ్ర -ఉలవపాడు : శ్రీరామ జన్మభూమి తీర్థక్షేత్ర అయోధ్య భవ్యమైన దివ్యమైన. అయోధ్య రామమందిరంలో శ్రీరామపూజిత అక్షితలు ఇంటింటికి వితరణ కార్యక్రమము మండలంలోని ఉలవపాడు గ్రామంలోవేంచేసి ఉన్న రుక్మిణి సత్యభామ సమేత వేణుగోపాల స్వామి దేవస్థానంలొ బుధవారము ఉదయం 10 గంటలకు ఈ కార్య క్రమం నిరవహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. శ్రీ రామపూజిత అక్షితలు శ్రీరాముని చిత్రపటం మరియు ఆహ్వాన పత్రము వితరణ జరుగుతుందన్నారు. లోగడ వివిధ గ్రామాల నుండి అయోధ్య శ్రీరామమందిరం నిర్మాణానికి నిధులు సేకరించిన శ్రీరామ సేవకులుగా ఏర్పడి సేవలు అందించిన శ్రీరామసేవక కమిటీ ద్వార శ్రీరామ పూజిత అక్షింతలు అంద జేస్తారని ఉలవపాడు మండల ధర్మ జాగరణ సమితి సభ్యులు తెలిపారు.

రూ.15వేలు ఆర్ధిక సహాయం అందజేత

విశాలాంధ్ర - కావలి : పట్టణంలోని 18వ వార్డు తెలుగుదేశం పార్టీ మహిళా నాయకురాలు శానం సువర్ణ లక్ష్మి ఆధ్వర్యంలో మాజీ కౌన్సిలర్ మల్లిశెట్టి విజయలక్ష్మి, కుందుర్తి సునీత, కావేటి సుశీలమ్మ , షేక్ హాసిని , లింగం రజిత లు అగ్ని ప్రమాద బాధిత మహిళ వరలక్ష్మి కుటుంబానికి ధైర్యం చెప్పి రూ.15,000 ఆర్థిక సహాయం అందజేశారు. ఆదివారం జంగాల కాలనీ లోని వరలక్ష్మి నివాసానికి వెళ్లి పరామర్శించి, ఆ కుటుంబానికి ఏ అవసరం వచ్చిన అండగా ఉంటామని వారు హామీ ఇచ్చారు.

దెబ్బతిన్నారైతాంగానికి అండగా జట్ల కొండూరు ఉప సర్పంచ్

విశాలాంధ్ర -మనుబోలు : మిచ్చాంగ్ తుఫాన్ కారణంగా దెబ్బతిన రైతాంగానికి అండగా ఉంటానని జట్లకొండూరు ఉప సర్పంచ్ ఆవుల తులసిరామ్ యాదవ్ పేర్కొన్నారు. రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రివర్యులు కాకాణి గోవర్ధన్ రెడ్డి అన్న సూచనలు మేరకు గ్రామంలో అందుబాటులో వుంటామన్నారు. ఈ సందర్భంగా ఆదివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ తుఫాన్, గాలులు వళ్ళ కట్టలు అనేక దగ్గర్ల తెగి, రైతులు వరి వితనాలు తీసుకు పోవుటకు, దారులు లేక ఇబంది పడుతుంటే, వెంటనే ఇసుక బస్తాలు, మరియు తెగిపోయిన గండిలను బూడ్చి తూముల నుండి వరద నీటిని చెర్లోకి పంపడం జరిగిందన్నారు, దీని వలన అనేక మంది రైతులు ట్రాక్టర్‌తో నేరుగా పోలలోకి రావడం జరుగుతుందన్నారు. ఎన్నో సంవత్సరాలు నుంచి రైతుల బాగుకోసం ఎవరు చేయని పనులు కాకాణి అన్న శాసన సభ్యులు, మంత్రివర్యులు ఐన తరువాత నుంచి జట్లకొండూరు పంచాయితీ రైతులు, ప్రజలు అన్ని విధాలుగ సంతోషంను తెలియచేస్తున్నారు, ప్రజల పనుల్లో భాగస్వామ్యం చేసినందుకు కాకాణి అన్నకు ఆవుల తులసిరామ్ యాదవ్ జీవితాంతం రుణపడి వుంటాను అని తెలియచేస్తున్నారు. ప్రజకు ఏ కష్టంవచ్చిన వారికీ ఏ

పనులు అవసరం ఐన కచ్చితంగ ఆవుల తులసి యాదవ్ ముందు వుంటాను అని తెలియచేసినారు, 2024 ఎలక్షన్‌లో కాకాణి అన్న గెలుపులో మా ఊరు మెజారిటీ మొదటి వరుసలో ఉండేటట్టు కచ్చితంగా చేస్తానని తెలియచేసినారు. పై కార్యక్రమంలో బండేపల్లి వైస్ ప్రెసిడెంట్ ఆవుల పోతయ్య, వర్డ్ మెంబర్ బడిపూడి సురేష్, స్కూల్ కమిటీ మెంబర్ మని, చెన్నకేశవ్, శంకరయ్య, పెంచలయ్య, వెంకటేశ్వర్లు యాదవ్, గ్రామస్థులు పాల్గొన్నారు.

అనివేటి మండపం నిర్మాణానికి రూ. 26,116 విరాళం

విశాలాంధ్ర-కందుకూరు రూరల్ : కందుకూరు గ్రామ దేవత శ్రీ అంకమ్మ తల్లి దేవాలయం పున నిర్మాణంలో భాగంగా కందుకూరు శాసన సభ్యులు మానుగుంట మహీధర్ రెడ్డి పిలుపుమేరకు భక్తులు, దాతలు విరాళాలు అందించటం అభినందనీయమని కొండూరి వసంతరావు తెలిపారు. ఇప్పటికే సుమారు 6 కోట్లతో దేవాలయమును నిర్మించినట్లు తెలిపారు. అదే విధంగా దేవాలయం ముందు నూతనంగా అనివేటి మండపాన్ని దాదాపుగా రూ 4 కోట్లతో నిర్మించేందుకు సంకల్పించినట్లు తెలిపారు. గుర్రం శేషగిరి రావు ధర్మపత్ని శ్రీలక్ష్మమ్మల కుమారులు మహేష్ కుమార్ వారి ధర్మపత్ని హిమబిందు సుమన్ కుమార్ వారి ధర్మపత్ని నాగలక్ష్మి చైతన్యలు అనివేటి మండపం నిర్మాణానికి 26,116 రూపా యలు కమిటీ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆవుల మాధవరావు తదితరులు పాల్గొన్నారు.

ఇంటూరి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో మంచినీరు సరఫరా

విశాలాంధ్ర-కందుకూరు రూరల్ : కందుకూరు మున్సిపాలిటీ పరి ధిలోని 11వ వార్డు ఆనందపురం గ్రామంలో 3 రోజుల నుంచి మంచినీటి సరఫరా నిలిచి పోయింది. మున్సిపాలిటీ అధి కారులకు ఫోన్ చేసినా సరైన స్పందన లేకపోవడంతో గ్రామస్తులు నీటి కోసం ఇబ్బందులు పడుతున్నారు. గ్రామస్తుల అవస్థలు తెలుసుకున్న కందుకూరు నియోజవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ ఇంటూరి నాగేశ్వరరావు వెంటనే స్పందించి టాంకర్ ద్వారా నీటి సరఫరా చేయించారు. సమస్య ఎప్పుడు వచ్చినా తమకు సమాచారం అందిస్తే, సహకారం అందిస్తానని నాగేశ్వరరావు తెలిపారు. ఈ సందర్భంగా గ్రామస్తులు నాగేశ్వరావు గారికి కృతజ్ఞతలు తెలిపారు.

వైద్య శిబిరానికి విశేష స్పందన

విశాలాంధ్ర-ఆత్మకూరు : అనంతసాగరం మండలం రేవూర్లో డాక్టర్ ప్రమీల రాంగోపాల్ ఆదివారం నిర్వహించిన వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది తన గ్రామ%శీ% మీద మమకారంతో ఏడు సంవత్సరాలుగా ప్రతి మూడు నెలలకు ఓసారి గ్రామంలో వైద్య శిబిరం నిర్వహిస్తూ పలువురు పొందుతున్న ప్రముఖ వైద్య నిపుణులు మాద మాల ప్రమీల రామ్ గోపాల్ వైద్య పరీక్షలు నిర్వహించి మందులు ఉచితంగా అందజేశారు. గ్రామంలో ఉండే రోగులకు మూడు నెలలకు సరిపడా మందులను ఉచితంగా అందజేసారు...దాదాపు 500 మందికి వైద్య పరీక్ష నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాకూరు రామలింగారెడ్డి కేత సుబ్బారెడ్డి వైద్య సిబ్బంది పాల్గొన్నారు

ఆంజనేయ స్వామికి ప్రత్యేక పూజలు

ఘనంగా సంతపేట ఆంజనేయ స్వామి ఆలయం వార్షికోత్సవం

విశాలాంధ్ర-నెల్లూరుటౌన్:నెల్లూరు సంతపేటలోని ప్రసిద్ధిగాంచిన ఆంజనేయ స్వామి ఆలయంలో ఆదివారం స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయం ఆరో వార్షికోత్సవం సందర్భంగా పలు కార్యక్రమాలు నిర్వహించారు. మూలవిరాట్‌కు ప్రత్యేక అభిషే కాలు చేశారు. అనంతరం స్వామికి పలు విశిష్ట పూజలు, హెూమాలు నిర్వహించారు. ఆలయ పాలక మండలి చైర్మన్ చందోలు సతీష్ కుమార్ , కార్యనిర్వాదికారి దర్గయ్య ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాలు నిర్వహించారు. ఉభయకర్తలుగా మోదం సూర్య ప్రకాష్ , సుభాషిని వ్యవహరించారు. ముఖ్య అతిథులుగా కొణిదెల సుధీర్, విచ్చేశారు. ప్రత్యేక పూజలు హెూమాలు ఆలయ ప్రధాన అర్చకుడు చంద్రయ్య స్వామి నేతృత్వంలో జరిగాయి. కార్యక్రమంలో ఆలయ పాలక మండలి సభ్యులు తాళ్లూరు రవి, రజనీ కుమార్, రాధిక, శ్రీకాంత్ ప్రశాంతి తద్దితరులు పాల్గొన్నారు. భక్తులకు అన్నదానం చేశారు.

ఇంటింటికీ టిడిపి మినీ మేనిఫెస్టో :ఇంటూరి నాగేశ్వరరావు

విశాలాంధ్ర-కందుకూరు రూరల్ : కందుకూరు పట్ట ణంలో బాబు షూరిటీ - భవి ష్యత్తుకు గ్యారెంటీకార్యక్రమం.. 24, 25 వార్డుల పరిధిలోని ఎర్రవడ్డిపాలెం, గుర్రంవారి పాలెం ఉత్తరం వైపు ప్రాంతాల్లో తెలుగుదేశం పార్టీ ఇంచార్జ ఇంటూరి నాగేశ్వరరావు విస్తృత ప్రచారం టిడిపి మినీమేనిఫెస్టో వివరిస్తూ... కరపత్రాలు, షూరిటీ బాండ్లను స్థానికులకు అందజేసిన పార్టీ నాయ కులు ప్రధానంగా మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని నాగేశ్వరరావు వెంట నడుస్తూ, ఇంటింటికి వెళ్లి పథకాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షులు దామా మల్లేశ్వరరావు, పట్టణ ప్రధాన కార్యదర్శి ముచ్చు శీను, వార్డు అధ్యక్షులు మదిరి మధు, ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

నేడు మైనారిటీ హక్కుల దినోత్సవం

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు: డిసెంబర్ 18న జాతీయ మైనారిటీ హక్కుల దినోత్సవం సందర్భంగా మైనారిటీ, ఇతర ప్రజా సంఘాలతో కలిపి ఆవాజ్ జిల్లా కమిటీ ఆధ్వ ర్యంలో సోమవారం ఉదయం 10 గంటలకు నెల్లూరు నగరంలోని మిని బైపాస్‌లోని భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా కార్యాలయంలో రౌండ్ టేబుల్ సమావేశాన్ని నిర్వహిస్తున్నామని ఆవాజ్ జిల్లా కార్యదర్శి షేక్ రషీద్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ రౌండ్ టేబుల్ సమావేశానికి మైనారిటీ సోదర, సోదరీమణులు అందరూ పాల్గొని తమ తమ అభిప్రాయాలను పాలుపంచుకోవాలన్నారు.

నాగబాబును కలిసిన జనసేన మండల అధ్యక్షురాలు

విశాలాంధ్ర -మర్రిపాడు: మర్రిపాడు మండల జనసేన అధ్యక్షురాలు ఓరుగంటి ప్రమీల జనసేన పార్టీ రాష్ట్రప్రధాన కార్యదర్శి నాగబాబును కలిశారు. ఉమ్మడి నెల్లూరు జిల్లా పరిధిలోని పది అసెంబ్లీ నియోజకవర్గాల్లో పార్టీ పరిస్థితి పై ఆదివారం జరిపిన సమీక్షలో మండలధ్యక్షురాలు ఓరుగంటి ప్రమీల పాల్గొని మండల రాజకీయ వివరాలు తెలిపారు. అదేవిధంగా మండలంలో జనసేన పార్టీ బలోపేతం కు చేస్తున్న కార్యక్రమాలను నాగబాబు కు వివరించారు. జిల్లాలో జనసేన పార్టీ తరుపున ఏకైక మండలధ్యక్షురాలు మహిళ ప్రమీల అని పార్టీ తలపెట్టిన కార్యక్రమాలు నిర్వహిస్తూ పార్టీ కోసం చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. పార్టీ నిర్మాణం లో, పోరాటాల్లో విరామహిళలు ప్రధాన పాత్ర పోషిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు పెనుమాది నరసింహ, ఈరుపోతు ఉదయ్, గంటా అంజి, చిన్నా జనసేన పాల్గొన్నారు.

నేడు ప్రత్యేక విద్యుత్ అదాలత్

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : నెల్లూరు రూరల్స్ డివిజన్ విద్యుత్ వినియోగదారుల సౌకర్యార్థం విద్యుత్ సమస్యల పరిష్కారంపై ప్రత్యేక విద్యుత్ అదాలత్ సోమవారం ఉదయం 11:30 గంటల నుండి మధ్యాహ్నం 1.30 గంటల వరకు నెల్లూరు విద్యుత్ భవన్ లోని స్కాడా కార్యాలయంలో కన్స్యూమర్ గ్రీవెన్సెస్ రెడ్రసెల్ ఫోరం (సి.జి.ఆర్.ఎఫ్) ఆధ్వర్యంలో నిర్వహించబడుతుందని నెల్లూరు రూరల్స్ డివిజన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఏ.జయకృష్ణారెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ అదాలత్‌లో సిజిఆర్ఎఫ్ చైర్ పర్సన్ విశ్రీనివాస ఆంజనేయ మూర్తి ఆర్థికసభ్యులు కెరామ మోహన్ రావు, సాంకేతిక సభ్యులుయస్ యల్. అంజనీ కుమార్, స్వతంత్ర సభ్యులు జి.ఈశ్వరమ్మ, డిస్కం అధికారులు జిల్లా సూపరింటెండింగ్ ఇంజనీర్ వి.విజయన్ పాల్గొంటారని తెలి పారు. వినియోగదారులు తమ విద్యుత్ సమస్యలపైవ్రాతపూర్వక ఫిర్యాదు ద్వారా సమస్యలను పరిష్కరించుకోవచ్చని తెలిపారు.

గిరిజనులకు గుండాల ఆదినారాయణ తుఫాన్ సాయం పంపిణీ

విశాలాంధ్ర -మనుబోలు: మండలంలోని కాటువపల్లి గ్రామంలో శనివారం మించిన తుఫాను సాయం గిరిజనలకు పంపిణీ చేశారు 2500 రూపాయలు నగదు పలు సరుకులు వైయస్సార్ సిపి యువ నాయకులు గుండాల ఆదినారాయణ గిరిజన కుటుంబాలకు అందజేశారు. ఈ సందర్భంగా ఆదినారాయణ మాట్లాడుతూ తమ ప్రభుత్వం మిచ్చింగ్ తుఫాన్ బాధితులను ఆదుకుందని చెప్పారు. ఎవరు సిఫారసు లేకుండా ప్రతి గిరిజన కుటుంబానికి ప్రభుత్వం పరిహారం నగదు పల సరుకులు ఇచ్చామని తెలిపారు. రాష్ట్ర వ్యవసాయ మార్కెటింగ్ ఫుడ్ ప్రాసెసింగ్ మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి కృషితో ఈ పరిహారం అందించగలిగామని ధన్యవాదాలు చెప్పారు.

ఘనంగా పెన్షనర్స్ డే వేడుకలు

విశాలాంధ్ర - కావలి : జాతీయ పెన్షనర్స్ డే వేడుకలను కావలి తాలూకా రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల సంఘం ఆదివారం ఘనంగా వేడుకలను నిర్వహించింది. గతంలో పెన్షనర్స్ అసోసియేషన్ లో అసోసియేట్ ప్రెసిడెంట్ గా క్రియాశీలంగా పదవీ బాధ్యతలు నిర్వహించిన వి.రోశయ్య 75 సంవత్సరాల వయస్సు పూర్తి చేసుకున్న సందర్భంగా కావలి పెన్షనర్స్ భవన్ నందు ఆయనను ఘనంగా సన్మానించారు. ఈ నేపథ్యంలో విశ్రాంత ఉద్యోగుల మిత్రబృందం దుస్సాలువ తో ఘనంగా సత్కరించి గతంలో విశ్రాంత ఉద్యోగులకు ఆయన చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉపాధ్యక్షులు షేక్ ఖాదర్ బాష, మాజీ ప్రధాన కార్యదర్శి మొఘల్ శిరాజ్ బేగ్, ఎం.వి.ప్రసాద్ రావు, అశోక్, శ్యామ్ ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

ధనుర్మాసం ప్రారంభం

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : ధనుర్మాసం ప్రారంభమైంది.ఈ సందర్భంగా పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా నెల్లూరు రూరల్ మండలం నరసింహకొండ పై వేంచేసియున్న వేదగిరి లక్ష్మి నరసింహ స్వామి దేవస్థానం నందు మొదటి రోజు దేవస్థానం నందు గోదాదేవి విగ్రహం వద్ద ధనుర్మాస ప్రాతఃకాల దీపారాధన కే పురుషోత్తమ చార్యులు గారిచే తిరుప్పావై ప్రవచనం కార్యక్రమాలు వేద పండితులచే వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా భక్తులు స్వయంగా దీపాలు వెలిగించారు.ఈ సందర్భంగా వేదపండితులు దీపారాధన వైభవాన్ని భక్తులకు వివరించారు. కార్యకమంలో ప్రధాన అర్చకులు భాస్కరాచార్యులు, ముఖ్య అర్చక క్రిష్ణమా చార్యులు ఆర్చక సిబ్బంది దేవస్థాన సిబ్బంది పాల్గొనగా ఆలయ చైర్మన్ వేమిరెడ్డి సురేంద్రరెడ్డి, కార్యనిర్వహణాధికార వి. గిరికృష్ణ, ధర్మకర్తల మండలిసభ్యులు కార్యక్రమాలును పర్యవేక్షించారు.

శ్రీకాళహస్తి నడికుడి రైల్వే మార్గాన్ని పూర్తి చేయాలి... ఎం. మాలకొండ రెడ్డి

విశాలాంధ్ర-జలదంకి: శ్రీకాళహస్తి -నడికుడి రైల్వే మార్గానికి నిధులు భారీగా కేటాయించి త్వరితగతిన పూర్తి చేయాలని లోక్సత్తా ఉద్యమ సంస్థ రాష్ట్ర కమిటీ సభ్యులు ఎం. మాలకొండ రెడ్డి కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. జరుగుతున్నశీతాకాల పార్లమెంట్ సమావేశాల్లో ఈ ప్రాంత ఎంపీలు కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి పార్లమెంట్లో రైల్వే మంత్రి ద్వారా నిధులు కేటాయించి త్వరగా పూర్తి చేయించాలని కోరినారు. 309 నీడివి కలిగిన ఈ రైల్వే మార్గాన్ని 2011, 2012 మంజూరు చేసినారు. జాప్యం వల్ల అంచనాల వ్యయం, పెరిగి బడ్జెట్ పెరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ఈ ప్రాంతఎంపీ లు నరసరావుపేట ఎంపీ శ్రీకృష్ణదేవరాయలు, ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసులు రెడ్డి, నెల్లూరు ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డి, తిరుపతి ఎంపీ గురుమూర్తి, పార్లమెంటు దృష్టికి తీసుకెళ్లి మెట్ట ప్రాంతం అభివృద్ధికి కీలకమైన ఈ రైల్వే మార్గం వలన అభివృద్ధికి ఈ ప్రాజెక్టు ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు.

తండ్రిని ఆదర్శంగా తీసుకోని సేవలు కొనసాగిస్తున్నాం

- డాక్టర్ కొత్త అమూల్య రవికుమార్

విశాలాంధ్ర - కావలి : తండ్రిని ఆదర్శంగా తీసుకోని సేవలు కొనసాగిస్తున్నామని డాక్టర్ కొత్త అమూల్య రవికుమార్ పేర్కొన్నారు. ఆదివారం సంయుక్త సేవా సంస్థ కార్యాలయంలో సంస్థ సంరక్షణలో ఉన్న ఇద్దరు చిన్నారులు సమియ, సఫియ లకు ఘనంగా పుట్టినరోజు వేడుక నిర్వహించారు. అనంతరం వారికి నిత్యావసర వస్తువులు, బియ్యం వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ బెజవాడ రవి కుమార్, ప్రధానోపాధ్యాయులు నేలటూరి శివప్రసాద్ రెడ్డి, సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు సురేంద్ర, సంస్థ సంరక్షణలో ఉన్న పిల్లలు, వారి సంరక్షకులు పాల్గొన్నారు.

పేదల కోసమే మోడి కృషి : బిజెపి

విశాలాంధ్ర-ఆత్మకూరు : రాబోజే రోజుల్లో భారత దేశాన్ని అన్ని రంగాల్లో పటిష్టమైన దేశంగా తయారు చేయడంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, కేంద్ర ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందని బిజెపి ఆత్మకూరు అసెంబ్లీ కన్వీనర్ కంది మల్లికార్జునరెడ్డి అన్నారు. ఆత్మకూరు మండలం ఆరవీడు, కరటంపాడు గ్రామాలలో సర్పంచ్ ఆదివారం వికసిత్ భారత్ సంకల్పయాత్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కంది మల్లికార్జునరెడ్డి మాట్లాడుతూ దేశ ప్రజలందరికి భరోసాను కల్పిస్తూ దేశంలో ఉన్న పేదల ముఖంలో చిరునవ్వులు చూడాలని ఉద్దేశంతో కేంద్రం అనేక పథకాలు తీసుకొస్తుందన్నారు. ఆ పథకాలన్నీ పేద ప్రజలకు అర్హులనా వారికి అందించడం కోసం ఈ వికసిత్ భారత్ సంకల్ప యాత్ర కార్యక్రమం చేపట్టడం జరిగిందని అర్హులైన ప్రతి ఒక్కరు కేంద్ర ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకొని లబ్ధిపొందాలని అన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ దేశం కోసం పేద ప్రజల కోసం నిరంతర శ్రమిస్తున్నారని మనమందరం మద్దతుగా ఉండాలని మరోసారి ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూరు నియోజకవర్గ కో - కన్వీనర్ నరసింహ నాయుడు, బిజెపి ఆత్మకూరు రూరల్ మండల అధ్యక్షుడు వాసుపల్లి సుధాకర్ రెడ్డి, బిజెపి నాయకులు సుమంత్ రెడ్డి, పలు శాఖల ప్రభుత్వ అధికారులు, ప్రభుత్వ ఉద్యోగస్తులు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు,ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

ఆట పాటలతో అలరించిన కాపుల ఆత్మీయ సమ్మేళనం

విశాలాంధ్ర - కావలి : పట్టణంలోని పెంకుల ఫ్యాక్టరీ సమీపంలోని ఏటూరి కల్యాణ మండపం నందు ఆదివారం జరిగిన కాపుల ఆత్మీయ సమ్మేళనం ఆట పాటలతో అలరించింది. నియోజకవర్గంలోని కాపు కుటుంబ సభ్యులు ఈ కార్యక్రమంలో పాల్గొని తమ కష్ట, నష్టాలను వివరించుకొని, ఆప్యాయతలను పంచుకున్నారు. సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. పార్టీలకతీతంగా కాపుల ఐక్యత, సత్తా చాటుదామని పిలుపునిచ్చారు.

యువగళం-నవశకం సభను జయప్రదం చేయండి

విశాలాంధ్ర - కావలి : విశాఖ పట్నంలోని తగరపువలస పోలిపల్లిలో ఈ నెల 20వ తేదీన జరుగుతున్న 'యువగళం-నవశకం' భారీ సభకు తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు, అభిమానులు లక్షలాదిగా తరలి రావాలని తెలుగుదేశం నాయకులు కావ్య క్రిష్ణారెడ్డి పిలుపునిచ్చారు. ఈ దశాబ్దపు అతిపెద్ద రాజకీయ వేడుకలో అందరం భాగస్వాములం అవుదామని అన్నారు.

కార్పోరేట్ పాఠశాలలకు తొత్తుల్లా ప్రభుత్వ అధికారులు

- అఖిల భారత విద్యార్థి సమాఖ్య పట్టణ కార్యదర్శి దినేష్

ఫోటో - పాఠశాల నిర్వహిస్తున్న దృశ్యం

విశాలాంధ్ర - కావలి : కార్పొరేట్ పాఠశాల లకు తొత్తుల్లా ప్రభుత్వ అధికారులు వ్యవహరిస్తున్నారని అఖిల భారత విద్యార్థి సమాఖ్య (ఏఐఎస్ఎఫ్) పట్టణ కార్యదర్శి దినేష్ మండిపడ్డారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆదివారం కూడా 10వ తరగతి విద్యార్థులుకు స్టడీ అవర్స్ పేరుతో స్కూల్ నడపడం దారుణమన్నారు. ఇదేమిటి? అని ప్రశ్నించిన విద్యార్థి నాయకులకు మేమే స్కూల్స్‌కు అనుమతి ఇచ్చామని మండల విద్యా శాఖ అధికారి చెప్పడం దారుణమన్నారు. ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా పని చేస్తున్న విద్యా సంస్థలు మీద చర్యలు తీసుకోవాల్సిన అధికారులు, వారి నుండి తాయిలాలు అందుకొని వారికి అనుకూలంగా పని చేస్తున్నారని ధ్వజమెత్తారు. ఇలాంటి అధికారులపై చర్యలు తీసుకోవాలని జిల్లా విద్యా శాఖ అధికారిని డిమాండ్ చేయడం జరిగిందన్నారు. చర్యలు తీసుకోని పక్షంలో పెద్ద ఎత్తున ఉద్యమాలు చేస్తామని పేర్కొన్నారు.

దుప్పిని రక్షించిన జాలర్లు

విశాలాంధ్ర-ఆత్మకూరు : సోమశిల జలాశయ ఎగువ ప్రాంతంలోని నీటి ప్రవాహానికి కొట్టుకుకొచ్చిన దుప్పిని జాలర్లు కాపాడిన సంఘటన ఆదివారం జరిగినది. ప్రవాహంలో కొట్టుకపోతున్న దుప్పిని గమనించిన జాలర్లు దానిని పట్టుకొని బోటులో భద్రపరిచారు. స్థానిక బీట్ ఆఫీసర్ మహేష్ కు సమాచారం ఇవ్వడంతో జలాశయ ప్రాంతానికి వెళ్లి జాలర్ల దగ్గర ఉన్న దుప్పిని స్వాధీనపరుచుకున్నారు. దుప్పిని సురక్షితంగా అభయ అరణ్యంలో వదిలిపెట్టారు.